# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 5 | జూన్ | 2025 | పేజీలు: 5


# ప్రభుత్వ ముసుగులో అక్రమ మైనింగ్ వ్యవహారం?

## జిల్లాలో జోరుగా మైనింగ్ మాఫియా




కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 04 ప్రజా జ్యోతి కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో జోరుగా మైనింగ్ మాఫియా సహజ సంపదను ప్రభుత్వ అనుమతుల పేరుతో దోచేసుకొని దోచుపెడుతున్న మైనింగ్ మాఫియా ఈ వ్యవహారాన్ని అదుపు చేయాల్సిన జిల్లా మైనింగ్ అధికారుల మౌనం ప్రభుత్వ ఆదాయపు శాఖకు సంపూర్ణ అధికారులను నియమించకపోవడమే ఎందుకు నిదర్శనం ఆ కొద్ది సిబ్బంది ప్రైవేట్ వ్యక్తులతో ఆరా కోరా పర్యవేక్షణ స్థానిక జిల్లా అధికారులకు కానరాన్ని మైనింగ్ మాఫియా అధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది కొరత తో నెట్టుకొస్తున్న వైనం ఇ ప్రాంతం అభివృద్ధికి కావలసిన సహజ సంపదలు కలిగిన ప్రాంతం నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండాల్సిన పరిస్థితి ఇక్కడి అమాయక ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ అనుమతుల పేరుతో రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ ప్రాంత పరిస్థితులను పట్టించుకోకుండా అప్పనంగా దోచేసుకుంటూ కోట్లు కూడగట్టుకుంటున్నా సంబంధిత కాంట్రాక్టర్లపై విజిలెన్స్ అధికారులు జిల్లాలో పర్యటించి పరిశీలన చేసి సహజ సంపదను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు ప్రవేట్

కాంట్రాక్టర్ల చేతిలో సహజ సంపద ప్రభుత్వ అనుమతుల పేరుతో కోట్లు దోచేసుకుంటూ దోచిపెడుతున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానిక ప్రజలు జిల్లాలో సంబంధిత ఆదాయపు శాఖలలో సంపూర్ణ ఉద్యోగ నియామకాలు చేపట్టి ఆదాయపు వనరులను కాపాడుతూ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు



### భూ సమస్యలను పరిష్కరించేందుకే

# ‘భూభారతి’

## గ్రామ రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**బజార్ హత్నూర్. ప్రజా జ్యోతి. జూన్ 4**
బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని. అనంతపూర్. టింబి . గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్శషా తెలిపారు. బుధవారం రోజున బజార్ రత్నూర్ మండలంలోని. అనంతపూర్. టింబి. గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ ను ఆయా గ్రామల ప్రజలు శాలువా కప్పి సన్మానం చేసి పలు సమస్యలను విన్నపం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతపూర్. టేంబి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు అనంతపూర్ గ్రామంలో20. టింబి గ్రామంలో37. దరఖాస్తులు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఆనంతరం గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ, ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి అని తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. మండల్ తాహసిల్దార్ కే శ్యాంసుందర్. డిప్యూటీ తాసిల్దార్ హీరాలాల్. ఆర్ ఐ నూర్ సింగ్.కరుణాకర్ రెడ్డి.మహేందర్.సాగర్ రెడ్డి. గ్రామపంచాయతీ కార్యదర్శులు విట్టల్ స్వామి రెవెన్యూ సిబ్బంది. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### దీర్ఘకాలంగా ధాన్యాన్ని సమర్పించని రైస్ మిల్లర్లపై

# చట్టపరమైన చర్యలు




కలెక్టర్ అభిలాష అభినవ్

2

### కొమురం భీం కాలనీకి

# విద్యుత్ కాంతులు

## హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు



5



## రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 04 ప్రజా జ్యోతి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. బుధవారం జిల్లాలోని లింగాపూర్ మండలం గమ్నూరు గ్రామంలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు నెల 20వ తేదీ వరకు రెవెన్యూ సరస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేరు సవరణ విస్తీర్ణ సవరణ మిస్సింగ్ సర్వే నెంబర్ నిషేధిత జాబితాలో నమోదైన భూములు వంటి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు అనంతరం సిర్పూర్ యు మండలం భూర్నర్ (బి) గ్రామంల , జైనూర్ మండలం పవార్ గూడ గ్రామంలో చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించారు కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద్ అడ భీమ్ రావ్ పెద్దిరాజు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## దీర్ఘకాలంగా ధాన్యాన్ని సమర్పించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్4 ,( ప్రజాజ్యోతి ). దీర్ఘకాలంగా సీఎంఆర్ ధాన్యాన్ని సమర్పించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి చెందే సీఎంఆర్ (కస్టమర్ మిల్లింగ్ రైస్) ధాన్యాన్ని దీర్ఘకాలంగా సమర్పించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాంటి బకాయిదారులైన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే కొంతమంది మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, వారి ఆస్తులను గుర్తించి బ్లాక్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా బకాయిలు ఉన్న మిల్లర్లను గుర్తించి, వారి ఆస్తులను బ్లాక్ చేయడంతో పాటు, బహిరంగ వేలం ద్వారా విక్రయించాల్సిందిగా సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి మిల్లర్లకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేయకూడదని స్పష్టం చేశారు. అలాగే మండల స్థాయిలో విత్తనాల దుకాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి




కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 04 ప్రజా జ్యోతి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండలం కేంద్రంలోని గౌరికోలాంగూడ కు వెళ్లే రోడ్డు మార్గంలో గల లో లెవెల్ వంతెన పనులు, జైనూర్ బస్ స్టాప్ సమీపంలో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను సందర్శించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు ప్రతి గ్రామపంచాయతీలో ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉంచుకోవాలని, రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధిక వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య పనులు త్రాగునీటి క్లోరినేషన్ చర్యలను రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు అర్హులైన నిరుపేదలకు మంజూరైన మందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, మొదటి మార్క్ అవుట్ ఫోటోలను 9వ తేదీలోగా అన్ని గ్రామపంచాయతీలలో పూర్తి చేయాలని తెలిపారు. పి. వి. టి. జి. గ్రామాలలో లబ్ధిదారుల కుటుంబ వివరాలు జన్ మన్ యాప్ లో నమోదు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలోని గర్భిణుల జాబితా సేకరించి రానున్న వర్షాకాలంలో ప్రతివ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సంబంధిత ఆసుపత్రులలో చేర్పించాలని తెలిపారు ఉపాధి హామీ పనులలో వ్యవసాయానికి సంబంధించిన పనులు, భూగర్భ జలాలు పెంపొందించే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న వర్షాకాలంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు ఎందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి ఉపాధి హామీ ఎ.పి.ఓ. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రమశిక్షణ రహిత చర్యలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదు

### ఖానాపూర్ సంఘటనపై సెట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల



ఖానాపూర్ జూన్ 4 (ప్రజాజ్యోతి) ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో భూభారతి కార్యక్రమంలో రైతుపై ఖానాపూర్ ఎస్సై రామచందర్ దురుసు ప్రవర్తన సంఘటన దృశ్య జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో నిర్వహించిన సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల పోలీసుఅన్నారు అధికారులతో మాట్లాడుతూ పాత ఎల్లపూర్ ఘటన పై ఆరా తీశారు, జిల్లాలో ఇంకెప్పుడు ఇలాంటీ ఘటనలు చోటు చేసుకోకూడదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా క్రమశిక్షణ రహిత చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు మొదట్నుంచి జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్మల్ పోలీసు అంటే మీ పోలీసు అనే నినాదాన్ని తెర మీదకు తీసుకు వచ్చారు అంటే పోలీసు అనే వ్యక్తి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అట్లాంటిది బుధవారం ఘటన జరగడం చాలా బాధాకరం అన్నారు జిల్లాలో పోలీసులు ఎక్కడ కూడా ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయొద్దని, ప్రజల పట్ల చాలా స్నేహపూర్వకంగా మెలుగుతూ ప్రజల పట్ల ఎంతో వినయంగా ఉంటూ సమస్యలను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉండాలన్నారు, జిల్లాలో ఇంకెప్పుడు ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని పోలీసు అధికారులను హెచ్చరించారు.



## ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

### గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్4 ,( ప్రజాజ్యోతి ). రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి (బి), నర్సాపూర్ (జి) మండలంలోని బూరుగుపల్లి (కె) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. పొట్ట పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఆనంతరం బూరుగుపల్లి (కె) గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ, ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంతకుముందు కలెక్టర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్ఫరాజ్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**జైనూర్ జూన్ 04 (ప్రజా జ్యోతి)** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండలం కేంద్రంలోని గౌరికోలాంగూడ కు వెళ్లే రోడ్డు మార్గంలో గల లో లెవెల్ వంతెన పనులు, జైనూర్ బస్ స్టాప్ సమీపంలో నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫాగింగ్ మిషన్ అందుబాటులో ఉంచుకోవాలని, రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి క్లోరినేషన్ చర్యలను రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు మంజూరైన మందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, మొదటి మార్క్ అవుట్ ఫోటోలను ఈ నెల 9వ తేదీలోగా అన్ని గ్రామపంచాయతీలలో పూర్తి చేయాలని తెలిపారు. పి. వి. టి. జి. గ్రామాలలో లబ్ధిదారుల కుటుంబ వివరాలు జన్ మన్ యాప్ లో నమోదు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలోని గర్భిణుల జాబితా సేకరించి రానున్న వర్షాకాలంలో ప్రతివ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సంబంధిత ఆసుపత్రులలో చేర్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో వ్యవసాయానికి సంబంధించిన పనులు, భూగర్భ జలాలు పెంపొందించే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న వర్షాకాలంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు ఎందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఉపాధి హామీ ఎ.పి.ఓ., ఇంజనీరింగ్ కన్సల్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## అడిషనల్ కలెక్టర్ డేవిడ్

**జైనూర్, జూన్ 04 (ప్రజా జ్యోతి)** భూ సమస్యల పరిష్కారానికి భూభారతి పథకం పై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆశిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ విభాగం ) డేవిడ్ అన్నారు బుధవారం మండలంలోని పవర్ గూడ లో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలపై వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో జైనూర్ ఆర్ ఐ మోహన్, రెవెన్యూ ఉద్యోగులు సందీప్, భరత్, విట్టల్, రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# భూభారతి కార్యక్రమంలో రైతుపై దురుసు ప్రవర్తన

## ఏఎస్ఐ రామచందర్ సస్పెన్షన్

**ఖానాపూర్ జూన్ 4 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిటికే రైతు సమస్యలపై భూభారతి కార్యక్రమం ఆదిలోనే పోలీస్ అధికారి సస్పెండ్ కావడం దురదృష్టకరం ఖానాపూర్ మండలం పాతల్లాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఖానాపూర్ పోలీస్ ఎ ఎస్ఐ రామ్ చందర్ పై సస్పెన్షన్ వేటపడింది కార్యక్రమంలో రైతుపై దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణ వీడియో సోషల్ మీడియాలో ఎఫెక్ట్ ఇన్చార్జి జిల్లా మంత్రి సీతక్క స్పందించడం బి ఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ట్విట్టర్ బాసర జోన్ ఉన్నత పోలీసు అధికారి ఆదేశాలతో నిర్మల్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల రామచందర్ ను సస్పెండ్ చేశారు ఎమ్మార్వో సుజాత ఆధ్వర్యంలో గ్రామీణ ఆర్ఐ సత్యనారాయణ తో పాటు ఇతర సిబ్బంది భూభారతి కార్యక్రమాన్ని పాత ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించారు అయితే ఓ రైతు సమస్యను జటిలంగా వాదిస్తూతుంటే అక్కడున్న అధికారులు పోలీసులకు సిఫారసు చేయగా భూభారతికార్యక్రమానికి డ్యూటీ నిర్వహిస్తున్న ఏఎస్ఐ స్పందించి సదర్ రైతును బయటకు లాక్కొచ్చారు దీంతో అక్కడ కొంత మేర అల్లరి జరిగి రైతుపై దురుసుగా ప్రవర్తించాడు అన్న సంఘటన దావనంల వ్యాపించడంతో ఎ ఎస్ఐ రామచందర్ పై సస్పెన్షన్ వేటు పడింది అయితే పేద రైతుపై, రిటైర్మెంట్ కు దగ్గర్లో ఉన్న రామచందర్ ఎ ఎస్ఐ పై పూర్తి సమగ్ర పూర్వపరాలు వాళ్ల ప్రవర్తనలను వెలికి తీసుకొని న్యాయం చేయాలని పలువురు ప్రజలు వ్యాఖ్యానించారు రైతు ఎలాంటి దరఖాస్తు చేతిలో లేకుండా నేరుగా లోపలికి వెళ్లడంతో అక్కడ అధికారులు తెలపడం వల్లే ఏఎస్ఐ స్పందిస్తే రైతు దుర్భాషలాడాలని కానిస్టేబుల్ నరసమ్మ తెలిపారు బయటకు లాగే ప్రయత్నంలో బయట ప్రజలకు దురుసు ప్రవర్తన కనిపించిందని నరసమ్మ వివరించారు

# జాతీయ పురస్కారం 2025 అవార్డుకు ఎంపికైన బారతీయ బౌద్ధ మహా సభ కే బి ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్



**వాంకిడి, జూన్ 04( ప్రజా జ్యోతి)** క్రాంతికారి సంత్ కబీర్ జాతీయ పురస్కారం 2025కు భారతీయ బౌద్ధ మహాసభ కొమురం భీమా అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ఎంపికైనట్లు అఖిల భారతీయ కవి సమ్మేళన జాతీయ అధ్యక్షులు దిలీప్ గణపతి నెవాస్ పాటిల్, అఖిలభారత అంబేద్కర్ మరియు సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ లో ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో నిర్వహించే బౌద్ధ సమ్మేళనంలో పలు పంచుకోవడతో పాటు,భారతదేశంలో నీ వివిధ ప్రాంతాలల్లో అంబేద్కరిజం,తోపాటు బుద్ధిజం ను మారుమూల ప్రాంతాలకు పరిచయం చేయడంతో పాటు నిరంతరం ఈ విషయాలపై పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి కృషి చేస్తున్న వారితోపాటు వివిధ రంగాలలో నైపుణ్యం కనబడచి అణగారిన సమాజం కోసం పనిచేస్తున్న దేశంలోని 19 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. భారతదేశంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ అవార్డుల ఎంపికలో జాతీయ కమిటీ పరిశోధన లో తెలుగు రాష్ట్రాల నుండి నలుగురికి చోటు దక్కగా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 15 మందికి చోటు కల్పించినట్లు వారు వారందులో తెలిపారు.ఈనెల 11న (బుధవారం) కాంతికారి సంత కబీర్ 627 వ జయంతి సందర్భంగా నాగపూర్ పట్టణంలో నిర్వహించే "జాతీయ మెగాఫిసియల్ 2025 " కార్యక్రమంలో బుద్ధిస్ దేశమైన నేపాల్ కు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘన్ ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాలను అందజేయనున్నట్లు వారందరూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూణే న్యాయ స్థాన న్యాయమూర్తి, హ్యూమన్ రైట్స్ యాక్ట్ అల్ ఇండియా అధ్యక్షులు సత్యషోదక్ శివాదాస్ నారాయణ మహజన్ తోపాటు దేశ,విదేశాల నుండి ప్రముఖులు పాల్గొనున్నారని వారు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామాజిక సేవల తోపాటు, రానున్న తరానికి బుద్ధిజం ని అంబెద్కరిజ%శీ% ను చేరవేయడానికి యువతరం ముందుకు వస్తుందని వారు ఆశ భావం పేర్కొన్నారు.




# అమృత్ స్కీముతో ఆటలకు బ్రేకులు..?

## - క్రీడాప్రాంగణంలో వాటర్ ట్యాంకు నిర్మాణం

## - ఆందోళనలో క్రీడాకారులు

**ప్రజాజ్యోతి మే 4 (చెన్నూరు)** ఆటలకు ఐదు దశబ్దాల ప్రస్థానం కలిగిన క్రీడా ప్రాంగణంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టడంపై పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమృత్ స్కీమ్ పథకంతో తమ ఆటలకు బ్రేకులు వేస్తారా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు త్రాగునీరు అందించేందుకే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ 2.0 స్కీమ్ లో భాగంగా ఏర్పాటు చేస్తున్న వాటర్ ట్యాంకు నిర్మాణానికి పట్టణ పరిధిలో పలు ప్రభుత్వ స్థలాలు అధికార పార్టీ నేతల హస్తగతంలో ఉండగా వారి అక్రమాలకు కొమ్ము కాస్తూ, క్రీడాకారుల కళలను చిదిమెందుకే క్రీడా ప్రాంగణంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టెందుకే ఎమ్మెల్యే పూనుకున్నట్లు స్థానికంగా విమర్శల వర్షం వెళ్ళువెత్తుతుంది. క్రీడాకారుల ఆశయ సాధనకైనా ఎమ్మెల్యే వివేక్ తన అభిప్రాయాన్ని మార్చుకొని ట్యాంకు నిర్మాణం మరో ప్రాంతానికి మార్చాలని రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ప్లేయర్ ప్రేమ్ కుమార్ విన్నవించాడు. రెండు మండలాల్లోను ఇంతటి క్రీడా ప్రాంగణం అందుబాటులో లేకపోగా వందలాది మంది క్రీడాకారులు చెన్నూరు క్రీడా ప్రాంగణంలోనే ఉద్యోగాలు సాధించేందుకే సాధన చేస్తున్నారని, తమలాంటి క్రీడాకారుల కళలపై నీళ్లు జల్లకుండా వాటర్ ట్యాంకు నిర్మాణానికి మరో స్థలాన్ని ప్రతిపాదించాలని ప్రేమ్ కుమార్ కోరుతున్నారు. క్రీడాకారులకు క్రీడాకారుల సౌకర్యార్థం, వారి కళల సాకారం కోసం స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ట్యాంకు నిర్మాణం మరో చోటు ప్రత్తిపాదిస్తారా లేక క్రీడాకారుల కళలను చిదిమేస్తారా అంటూ స్థానికులు వేచి చూస్తున్నారు.

# మావలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ





**మావల జూన్ 4, (ప్రజా జ్యోతి)** మావల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు బుధవారం ఎంపిడివో శంకర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఇందిర మ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంబడి గంగాభవాని కి నియామక ప త్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ ఏఈ సౌ మ్య , మావల ఈ దుర్గయ్య, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు జరిగింది. ఈ సందర్భంగా సొంతింటి కల సాకారం అవుతున్న నేపథ్యంలో లబ్ధిదా రులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు అందించిన మంజూరు పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణంలో చేయూత అందించడాన్ని నాయకులు అభినందించారు. శ్రీకాంత్ రెడ్డి గారి వెంట మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ దొగ్గలి ప్రమీల, రోడ్ద నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేంఢ్ల రాజన్న, వేరే నడిపి గంగారెడ్డి, సుంకరి నవీన్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అనారోగ్య కారణంతో మృతి చెందిన పిసిఆర్ సబ్ ఇన్స్ పెక్ట ర్ కె.శివాజీ**

**అంతిమ కార్యక్రమంలో పాల్గొ ని నివాళు లర్పించినజిల్లాఎస్పీ**

**1989 కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన కె శివాజీ**

**తక్షణ సహాయార్థం రూ 30 వే లు కుటుంబ సభ్యులకు అంద జేత**

**జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తాం**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)** పోలీస్ కంట్రోల్ రూమ్ లో వి ధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్ పెక్టర్ కుట్టే శివాజీ గత సంవ త్సరం పక్షవాతం కారణంతో అనారోగ్య బారిన పడ్డారు. అనారోగ్య బారిన పడిన అధి కారికి పిసిఆర్ పోలీస్ కంట్రోల్ రూమ్ విధులను కేటాయించా రు. మంగళవారం సాయంత్రం అనారోగ్య బారిన పడడంతో హుటాహుటిన కుటుంబ స భ్యులు శివాజీ ని స్థానిక రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అ ప్పటికే శివాజీ మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సంద ర్భంగా బుధవారం సంజయ్ నగర్ లో గల ఆయన స్వగృ హంలో కుట్టే శివాజీ అంత్యక్రి యలు జరిగాయి. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ పాల్గొని పార్థివ దేహాని కి పూలతో నివాళులర్పించి,కు టుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, అం డగా ఉంటానని భరోసా ఇచ్చా రు. ఎలాంటి అత్యవసర సమ యంలోనైనా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలాఅందు బాటులో ఉంటుందని తెలిపా రు. కుట్టే శివాజీ 1989 బ్యాచ్ కానిస్టేబుల్ చెందిన వారు. ఆ యన అంచ లంచలుగా సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వరకు ఎదిగి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో విధులు నిర్వర్తించారు. కుటుం బ సభ్యులకు దహన సంస్కా రాల నిమిత్తం అత్యవసరంగా 30 వేల రూపాయలను జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్య క్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ద్వారా అందజేశారు. అంతిమ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్ పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెం కటి, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.





### ప్రజారోగ్య పరిరక్షణ కోసం

## ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్4 , ( ప్రజాజ్యోతి ).** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను . బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతోకలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్‌లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళు ,, ఆంగన్‌వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సిఈఓ గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గోరంతను కొండంతలు చేయడం బాధ్యత గల మాజీ మంత్రి

## హరీష్ రావుకు తగదు

**పూర్తి సమాచారం లేకుండా ప్రభుత్వాన్ని బదనాం చేస్తే సహించేది లేదు**

**పదేళ్ల ప్రభుత్వంలో వేధింపులు మరిచారా**

**ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హరీష్ రావుకు సూటి ప్రశ్న**



**ఖానాపూర్ జూన్ 4 ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతులకు మేలు కలిగేందుకు ప్రవేశ పెట్టిన భూభారతి కార్యక్రమన్ని బద్నామ్ చేసేందుకు గోరంత సమస్య కొండంతల చేయడం సరి కాదని మాజీమంత్రి హరీష్ రావును ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విమర్శించారు గత పది ఏళ్ల ప్రభుత్వంలో రైతులను నాయకులను వేధించడం చివరికి ధర్నాలను మూసేసి రైతులకు అప్పటి ప్రతిపక్షాలకు ఇతర పార్టీల నాయకులకు బేడీలు వేసిన సంఘటనలు ఉద్యమంలో అగ్గిపెట్టల మరిచారా అని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆరోపించారు రైతుపై దురుసుగా ప్రవర్తించడం దురదృష్టకరమని దీనికి జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా కలెక్టర్ స్పందించి ఏఎస్ఐ ని సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు ఖానాపూర్ మండలంలోని పల్లెలో జరిగిన ఈ సంఘటనను పూర్తిగా తెలుసుకోకుండా విచారించకుండా మండల తాసిల్దార్ కార్యాలయంలోనే జరిగిందని బాధ్యత గల మాజీ మంత్రి తప్పుడు సందేశం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు గత కేసీఆర్ ప్రభుత్వం లో ఖమ్మం దండేపల్లి సిరిసిల్ల మండల రైతుల్ని బేడీలు లేసి బట్టలు ఉడదీసి కొట్టిన సంఘటనలో ఎంతమంది పోలీసులను సస్పెండ్ చేశారు తెలపాలని అలాంటి సంఘటనలు మార్చారా అన్నారు ఇలాంటి చౌకబారు ఆరోపణలు మాని ప్రతిపక్ష నేతలుగా ప్రజలకు మేలు కలిగే విధంగా సలహాలిస్తే స్వాగతిస్తామని అనవసరంగా రాద్ధాంతం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హెచ్చరించారు

# కొమురం భీం కాలనీకి విద్యుత్ కాంతులు

## హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)** ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తు న్న కొమరం భీమ్ కాలనీ ఆది వాసి గిరిజనులకు ఇక విద్యు త్ కాంతులు లభించాయి. ఆదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులకు స్థానికంగా వసతులు కల్పించాలని సమస్యలు పరిష్కరించాలని పెద్ద కొంత కాలం నుంచి పెద్ద ఎత్తున పోరాటం చేస్తూనే ఉన్నారు ఈ నేపథ్యంలో వారికి ముఖ్యమైన సమస్య పరిష్కరించకపోగా కనీసం మానవతా దృక్పథంతో అధికారులు పాలకులు చెల్లించి ఆ కాలనీకి విద్యుత్ కాంతులు కల్పించారు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఆ కాలనీలో రోడ్లు, మురికి కాలు వలు, తాగు నీటి సౌకర్యం కల్పించాలని పోరాటం చేస్తు న్నారు. తల కొన్ని డబ్బులు జమ చేసుకొని నీటి సౌకర్యాన్ని కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్నారు ఒక బోర్ వెల్ ను ఏర్పాటు చేసు కొని నీటి సౌకర్యాన్ని సమకూ ర్చుకున్నారు. విద్యుత్ అధికా రులు మాత్రం వారికి కనికరిం చి విద్యుత్ సౌకర్యం కల్పించా రు. అయినప్పటికీ పాలకులు ఇతర సమస్యలు పై ఏమాత్రం స్పందించ లేకపోతున్నారు. అయితే కేవలం చీకటిలో నివ సిస్తున్న దృష్ట్యా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పాలకులు ఆ కాలనీ ఆదివాసీ గిరిజనుల పోరాటానికి స్పందించి వారికి మా నవతా దృక్పథంతో చీకట్ల ను తొలగించి విద్యుత్ కాంతు లను అందించారు.అదిలాబాద్ జిల్లా మావల మండలం కొము రం భీం కాలనీ లో నివసిస్తున్న ఆదివాసులకు ఇంటి స్థలాలకు పట్టాలు, నీటి సౌకర్యం, విద్యు త్, విద్య, వైద్యం, రోడ్డు, రవా ణా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అనేక సంవత్సరాలు గా ఆ కాలనీ ఆదివాసీలు నిరం తరం పోరాటాలు చేశారు. చివ రికి కొమ రంభీం కాలనీ ప్రజల కు విద్యుత్ సౌకర్యం కల్పించ డం వల్ల ఆ కాలనీవాసులు హ ర్షం వ్యక్తం చేస్తూ పాలకులకు, అధికారులకు, ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ కాలనీవాసుల కు అండగా ఉంటూ సమస్యలను స్థానిక కలెక్టర్ నుండి ముఖ్యమంత్రి వరకు తీసుకెళ్లిన తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ అధికారులకు పాలకులకు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం కొమరం భీమ్ కాల నీ లో(విద్యుత్సౌకర్యం )అనగా వీధి దీపాలు కల్పించిన తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డి ప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కకి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, జి ల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క) కి అది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్ష షా కి 12, వార్డ్ కౌన్సిలర్ జా దవ్ పవన్ నాయక్ కి మున్సి పల్ చైర్ పర్సన్స్ జోగు ప్రేమేం దర్, ఎమ్మెల్సీ కోదండరాం కి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బ క్కి వెంకట య్యకి, దివ్య కి వి ద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డికి, చిన్నారెడ్డి కి, జాయింట్ కలెక్టర్ కి ఆదిలాబాద్, శాసన సభ సభ్యులు పాయల్ శంకర్ కి పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ్మ బొజ్జు పటేల్, మంచి ర్యాల్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కి ఉద్యమకారులు బా లినేని అజయ్, మురళి, హరి భూషణ్, నారాయణ, రమణ, లకి విత్తన శుద్ధి తెలంగాణ రా ష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి కి కో ట్యాక్ తిరుపతి ట్రైకర్ చైర్మన్ కి గాదే ఇన్నారెడ్డి భారత్ బచా వో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లు అదిలాబాద్ ఎస్పీ, అఖిల్ మహాజాన్ గారికిఅదిలాబాద్ డి.ఎస్.పి జీవన్ రెడ్డి గారికి పోతారం శ్రీనివాస్ డిఎస్పి అదిలాబాద్ గారికి పోలీసు ఉన్నదా అధికారులకు, పోలీస్ సిబ్బందికి ఇంటిలిజెన్స్ సిబ్బందికి అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ ఆత్రం సుగుణ గారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి గారికి మాజీ మంత్రివర్యులు జోగు రామన్న గారికి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారికి అదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి గారికి జిల్లా విద్యుత్ శాఖ %రాజు% చౌహాన్ గారికి మున్సిపల్ శాఖ కమిషనర్ గారికి అదిలాబాద్ ఆర్డిఓ వినోద్ కుమార్ గారికి మావల ఎమ్మార్వో గారికి పాయల్ బన్నీ మామ గారికి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారికి , పేందూర్ నీలాబాయి తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు గుంట ప్రవీణ్ కుమార్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాదరావు గారికి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు కి మంచి ర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షురాలు సురేఖ కి, పసుల చం టి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధి కా ర ప్రతినిధి కి అడ్డి బోజరెడ్డి, మాజీ డిసిసి చైర్మన్ కి సాజిద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ జి ల్లా అధ్యక్షులు ఆదిలాబాద్ కి బీసీ, ఎస్సీ, ఎస్టీ ,జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ కి గోక గణేష్ రెడ్డి, జెడ్పిటిసి తల మడుగు కి మున్సిపల్ సిబ్బం దికి జిల్లా రెవెన్యూ ఉన్నతా ధికా రులకు ఆదివాసులకు సహకరించిన ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంఘాల నాయకు లకు, వామపక్ష పార్టీల ఉద్య మ కారులకు ప్రింట్ అండ్ ఎల క్ట్రానిక్ మీడియా మిత్రులకు ఉద్యమ సహచరులకుతుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా డివిజన్ మండల కమిటీ అనుబంధ సంఘాలకు తదితరులకు కృ తజ్ఞతలు తెలిపారు.



## ప్రైవేటు వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం

### ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవ న్ రెడ్డి

### అదిలాబాద్ పట్టణంలో ఒక వాహనం సీజ్

### ఇతరులకు ఇబ్బందులు కలి గించేలా అధిక శబ్దం వచ్చేలా వాహన మోడీఫైడ్ హారన్ ఉం డరాదు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)** ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ వినియోగించిన ట్లయితే వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసు కోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి హెచ్చరించారు. ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు అధిక శ బ్దం వచ్చేలా మోడి ఫైడ్ హార న్, పోలీసు సైరన్లు ఉపయోగిం చ రాదని, నిబంధనలు అతిక్ర మించిన వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగు తుందని తెలిపారు. సమాజ శ్రే యస్సు కొరకు పట్టణంలో పా ఠశాలల వద్ద ఆసుపత్రుల వద్ద వృద్ధులకు చిన్న పిల్లలకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా వారు అనారోగ్య బారిన పడ కుండా ఇలాంటి చర్యలను చే పడుతున్నట్టు తెలిపారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ పోలీస్ స్టేషన్ లో బుధ వారం ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.



## రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులు సహకరించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, (ప్రజాజ్యోతి)** గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సైను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధికారులంతా సహకారం అందించాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కా రానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20 వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 రెవెన్యూ గ్రామాలలో 1000 కి పైగా సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

# రోడ్డుపైన కూరకాయల విక్రయాలకు చెక్

### నిబంధనలు దాటితే జరిమానా

### మార్కెట్లో కలియతిరిగిన కమిషనర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్4 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ కూరగాయల మార్కెట్ ఆవరణలో రోడ్డుపైన విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని కమిషనర్ అన్నారు . జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో బుధవారం ఆయన ఆకస్మికంగా పర్యటించి రోడ్డుపైన విక్రయాలను జరపవద్దని వ్యాపారులకు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యాపారులు మార్కెట్ ప్రహరీ ముందు కూరగాయల విక్రయించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సదరు దుకాణాలను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు .వ్యాపారులు విక్రయిస్తున్న ప్లాస్టిక్ సంచులను వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారస్తులు కమిషనర్ తో వాగ్వివాదానికి దిగారు. తమ వ్యాపారానికి అడ్డు తగులుతున్నారని కొందరు అక్కడక్కడ విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అలాంటిదేమీ లేదని అందరికీ నిబంధనలు వర్తిస్తాయి అని పేర్కొన్నారు ఓ వ్యాపారి మరింత దురుసుగా మాట్లాడడంతో నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే 50 వేల



జరిమానా ఉంటుందని హెచ్చరించారు. మార్కెట్ లోపల కేటాయించిన స్థలంలోనే క్రయ విక్రయాలు చేయాలని సూచించారు . కొందరు తమకు స్థలం చూపించాలని అడిగారు లోపలికి పదండి స్థలముందని సమాధానమిచ్చారు.మీరు స్వాధీనం చేసుకున్న సంచుల్లో తన డబ్బుల సంచి వుందని ఒక వ్యాపారి హంగామా చేయడంతో స్వాధీనం చేసుకున్న సంచులన్ని చూపించారు .అనవసరంగా సమస్యలు సృష్టించిన వద్దని వారం రోజులుగా మీకు సమాచారం ఇస్తున్నా కూడ తరహా మారడం లేదన్నారు.